భర్త చేస్తున్నపని
నచ్చకపోయినా
దాన్నే ఆదర్శంగా
ఎందుకు తీసుకుంది?

# మీరేమా ఆదర్శం

ఇంద్రప్రసాద్
కథ

''ఈ అయిదువేలు నీ దగ్గర వుంచు! రేపు ఆఫీసుకు వెళ్లేటప్పుడు యిద్దువుగాని!'' అన్నాడు శంకరం.

''ఎవరివి?'' అని అడిగింది శంకరం భార్య నీలిమ.

''మా ఆఫీసరు గారివి''

''ఏం డబ్బులు?''

''ఏదో పనిచేసి పెట్టినందుకు యిచ్చారు

''అవి నువ్వు తీసుకోవడమేమిటి?''

''సర్లే! ఎవరైనా డైరెక్టుగా తీసుకొంటా రేమిటి! మధ్యలో నమ్మకస్తులుండాలి''

ఇంకేమి అనకుండా నీలిమ డబ్బు తీసుకొని బీరువాలో దాచింది.

''ఈ రోజు సాయంత్రం క్లబ్బుకి వెళుతున్నాను! రాత్రి రావడం ఆలస్యం అవుతుంది! నువ్వు భోజనం చేసేయి! వాకు వండకు! అక్కడే భోజనం చేసి వస్తాను''

''మళ్లీ మొదలుపెట్టావా పేకాట?''

''లేదు! ఈ రోజు మా కొత్త ఆఫీసర్‌ని క్లబ్బుకి పరిచయం చేయాలి!

''చూడు నీలిమ! పై ఆఫీసర్లతో చనువుగా వుండటం చాల అవసరం... వాళ్లను మంచి చేసుకోవాలి... నమ్మకంగా వుండాలి... వుంటే అప్పుడప్పుడు ఇలా డబ్బులు తీసుకునే అవకాశం వస్తుంది... అందులో మనకి కూడ వాటా వుంటుంది!''

''ఏమైన యివన్నీ చిరాకు పనులు బాబు! ఆఫీసులో మామూలుగా పనిచేసి... టైముకు గానే ఇంటికి రావటం.... ఎంత మంచిది''

''గుమాస్తా వుద్యోగాలు చేసే వాళ్లు... ఆఫీసు... ఇల్లు... అనుకుంటే కుదరదు...



ఆఫీసర్లతో సఖ్యంగా వుండాలి... ఆలస్యంగా కూర్చొని పనిచెయ్యాలి... ఆదివారాలు కూడ ఆఫీసుకెళ్లాలి... ప్రతిదానికి ఆత్మాభిమానం అని కూర్చోకూడదు... అహం భావం వుండకూడదు''.

"........."

"ఇలా పేకాటాడ్డం వల్ల ఆఫీసరు దగ్గర చనువొస్తుంది... నెమ్మదిగా మనం

వెర్రెక్కచ్చు... అది వాకే వుపయోగం... అప్పుడు ఆఫీసుకి ఎప్పుడొచ్చినా అడగడు... ఎప్పుడు వెళ్లిపోయినా పట్టించుకోడు.... కాబట్టి పనీ చెయ్యాలి... వెత్తీ ఎక్కాలి''

''ఏమో బాబు! యివన్నీకన్నా! ఆఫీసు.. యిల్లు అనుకొనే భర్తంటేనే నా కిష్టం''

''చూడు మై డియర్ నీలిమ! ఆఫీసు... యిల్లు అనుకొనే భర్త పెళ్లయిన కొత్తలో బాగుంటాడు... ఆ తరువాత లోకంపోకడ తెలియని చవటలా మిగిలిపోతాడు... కొత్తలో ఎప్పుడు ఎదురుగా వుంటాడని మురిసిపోయి న పెళ్లాలే... కొన్నాళ్లకి దిష్టిబొమ్మలా ఎక్కడికీ కదలడని తిట్టుకొంటారు''.

నా మాటని అర్థం చేసుకోవు! నీ పద్ధతి మార్చుకోవు'' కోపంగా అంది నీలిమ.

శంకరానికి కోపం రాలేదు సరికదా... మరింత కూల్‌గా ''నా పద్ధతి అందరికీ నచ్చే పద్ధతి... ఈ కొత్త ఆఫీసరుకి పై లెవెల్లో మంచి సర్కిల్ వుంది... ఆయనకి మందు పార్టీ యిస్తే... రేపాయన ప్రమోషన్‌కి రికమెండ్ చేయొచ్చు... డబ్బు లొచ్చే సీటుకి మార్చవచ్చు... ఈ రోజుల్లో నాలాంటి గుమస్తాలు పైకి రావాలంటే... మందు పార్టీలు యివ్వాలి... పేకాట ఆడాలి... పై ఆఫీసర్లతోనే... మళ్లీ నా కిందవాళ్లతో కాదు.. . అప్పుడే పైకొస్తాం! అంతేకాదు సమాజాన్ని బట్టే నా పద్ధతి... అంతేకాని నన్నుబట్టి సమాజం వుండదు... సమాజాన్ని అర్థం చేసుకో నువ్వు! నా మీద జీవితాంతం తీరుబడిగా కోపగించుకోవచ్చు! ముందు బ యలుదేరు నీ ఆఫీసుకి లేటైపోతుంది''.

* * *

''హాయ్ !'' అంది కోమలి.

''ఏమిటి! అప్పుడే వెళ్లిపోతున్నావా?'' ఆశ్చర్యంగా ప్రశ్నించింది నీలిమ.

''అందుకు సందేహమా''?

''అయినా మీ ఆఫీసరు ఎలా వూరుకొంటున్నాడు? మీ సెక్షన్‌లో పనిలేదా?''

''నిక్షేపంగా వుంది! మా ఆఫీసరుకే పనిరాదు! ఇక నా చేత ఏం చేయిస్తాడు! అందుకే ఎదురుగా కూర్చొని మీకు పని బాగా వచ్చుసార్! మీరు కష్టబడి పని చేస్తార్ సార్!'' అని పొగడటం మొదలెట్టాను, ముఖం న్యూస్ పేపరంతయింది! అదే ఛాన్స్ అనుకొని ఫర్మిషన్ అడిగి వచ్చేసా!'' అంటూ నవ్వుతూ... బ్యాగ్ వూపుకొంటూ వెళ్లిపోయింది కోమలి.

అది ఒక గవర్నమెంటు ఆఫీసు... అప్పుడు సరిగ్గా టైము మూడయింది. చూసేకళ్లకి ... తెలివుంటే ''తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ!'' అని గోడల మీద స్లోగన్ కనిపిస్తూ వుంటుంది.

కోమలి వెళ్లినవైపే చూస్తూ... అనుకోకుండా ఆఫీసంత కలియ చూసింది!

పద్మజ పైట జారినా పట్టించుకోకుండా పత్రిక చదువుతోంది!

పని మానేసి ముకుందరావు అక్కడే చూస్తున్నాడు.

లేడి ఫ్యాన్ సత్యవతి... పద్మజ దగ్గరకు వెళ్లి గుసగుసలాడుతూ ఏదో చెప్పింది ''సరే!'' ' అంది పద్మజ.

సత్యవతి ద్వారా డబ్బులు తీసుకొని ఆఫీసు పని చేస్తుంది పద్మజ

శారద... రాధాకృష్ణ ఎదురెదురుగా

కూర్చొని సీరియస్‌గా పనిచేస్తున్న వంకతో "చేతులు నలుపుకొంటున్నారు"

కూజా వద్దకు వెళ్లి... వంగుని గ్లాసులోకి మంచినీళ్లు ఒంపుకొంటోంది కుసుమ.

చీరచెంగు శరీరానికి దూరమైంది... సన్నని నడుము... తెల్లని... పొట్ట ముచ్చటగా కనిపిస్తున్నాయి. అది చూస్తూ ఒకడు నీళ్లు నములుతున్నాడు... ఇంకొకరు గుటకలు మింగుతున్నాడు... వేరొకరు పెదవులు తడుపుకొంటున్నాడు. ఇవన్నీ యవ్వనాల పాట్లు... వయసు మళ్లిన వాళ్ల సెక్షనాఫీసరుకి అది చూసి గొంతు తడి ఆరిపోయింది.

చూస్తున్నారని అలాగే యింకాస్సేపు వంగొని వుంది కుసుమ.

మంచినీళ్లు తాగి... విలాసంగా వాళ్ల సెక్షనాఫీసరు ఎదురుగా కూర్చుంది. చీర కుచ్చెళ్లు అతని కాళ్లమీద పడ్డాయి.

తన్మయంగా ఆమెవైపు చూడసాగాడు. నవ్వుతూ మాట్లాడుతోంది... మాటమాటకి నవ్వుతూ కదలిపోతోంది... అప్పుడే నెమ్మదిగా కాలు తొక్కింది... సంతోషం కలిగిందతనికి... అంతలోనే భయం కలిగి... తరువాత గొడవ చేస్తుందేమోనని వెనక్కి జరిపాడు... అంతలో మళ్లీ ఆశపుట్టి ముందుకు జరిపాడు.


ఇంకొకసారి ముచ్చటగా తొక్కి లేచింది కుసుమ. ఏదో అడిగింది 'ఊ' అన్నట్లు తలూపాడు.

బాత్ రూమ్‌వైపుకి వెళుతున్నట్లు వెళ్లి... అటువైపు నుంచి నెమ్మదిగా లిఫ్టువైపు జారుకొంది.

చదువుతున్న పుస్తకం ప్రక్కన పడేసి... ఒకఫైలు చేతబట్టుకొని... వాళ్ల సెక్షనాఫీసరు సూర్యనారాయణ దగ్గరకు చేరింది పద్మజ.

పనిచేస్తూ... అతని మాటలు వింటోంది.

మధ్యమధ్యలో అతని వంక ఓరగా చూస్తోంది... చిలిపిగా చూస్తోంది... ముచ్చటగా చూస్తోంది... మత్తుగా చూస్తోంది.



పద్మజ ముఖం నిండా ఓ శృంగారపు వెలుగు పది సంవత్సరాలు ప్రేమించి పెళ్లిచేసుకున్న వాడ్ని కూడా అంత తన్మయ ంగా శోభనం గదిలో చూడలేదు ఏ ఆడది!

కొంతసేపటికి యిద్దరూ వెళ్లిపోయారు

సాయంత్రం నాలుగున్నరకి ఆఫీసు ఇన్ చార్జ్ నుండి పిలుపొచ్చింది నీలిమకి... కంగారు కంగారుగా గదిలోకి వెళ్లింది.

ఆయన చెప్పిన పని చాల ముఖ్యమైనది.. . తప్పనిసరై చేయవలసి వచ్చింది. ఆ పని కోమలి వదిలేసిన పని... అది అవుతూ వుండగా కుసుమ వాళ్ల పెన్షనాఫీసరొచ్చి బ్రతిమాలుతూ... కాస్త సహాయం చేయమ ని అర్థించాడు... ఏమీ అనలేకపోయింది నీలిమ.

సీటు కదలకుండా పనిచేస్తున్నందుకు... ఆ చాకిరీ అంతా తనపై పడిందని అర్థమైంది . పని పూర్తయ్యేసరికి బాగా లేటయింది.

సిటీ బస్సు కోసం బస్టాపులో నిలబడింది . చాలా చిరాకుగా వుంది. మనసు నిండా కోపం... బాధ... తనమీద తనకే జాలి. రకరకాల ఆలోచనలు చుట్టుముట్టాయి. ఈ చాకిరీ తరచు తనమీదే పడుతోంది... అంతలో బస్సు వచ్చింది... యాంత్రికంగా యిలుల చేరింది... కానీ ఒకటే ప్రశ్న... ఈ చాకిరీ నుండి విముక్తి ఎలా? విముక్తి ఎలా?

* * *

"నిన్న రాత్రి మీ ఆయన పార్టీ యిచ్చారుటగా? మా వారు చెప్పారు" అంది కోమలి.

"అవును"

"మీ వారికి మంచి ఇన్‌ఫ్లుయన్స్ వుంది. .. మీ వారితో పనేదో వుందిట... సాయంత్రం మీ యింటికి వస్తాం... వుండమని చెప్పు!" నీలిమకి ఎదురుగా కుర్చీలాక్కొని కూర్చుంది.

"ఏం పార్టీలో ఏమోగాని! అసలు టైముకి ఇంటికిరారు".

"సరే! అవ్వాబువ్వా రెండు కుదరవుగా. .. అదీకాక అందరివల్ల అవుతుందా పై ఆఫీసర్లతో పరిచయం పెంచుకోవడం... కొందరికే ఆ టెక్నిక్ వంటపడుతుంది".

"ఎప్పుడూ ఏదో ఒక పని పెట్టుకుని, యింటిపట్టున వుండరు, నాకెంత బోర్‌గా వుంటుందో తెలుసా!"

"అలా అనుకుంటే ఎలా! ఇంట్లో కూర్చొంటే పదిమందిలో పేరొస్తుందా? అంతే కాదు పేకాట క్లబ్బుల్లో పరిచయమైన వాళ్లు.... బార్‌లో పరిచయమైన వాళ్లు... వీళ్లే తరువాత గొప్ప స్నేహితులై ఒకరికొకరు వుపయోగపడతారు... మీ ఆయన చెబితే చాల పనులు అవుతాయుట... మా వారు నిన్న మీ ఆయన గురించి చాల గొప్పగా చెప్పారు".

నీలిమకి ఒళ్లు పులకరించింది... తన భర్త శంకరాన్ని కోమలి పొగుడుతోంటే! తనకిష్టంలేని పద్ధతైనా... శంకరం గొప్ప పేరు తెచ్చుకొంటున్నాడు.

మాట్లాడుతూనే కోమలి... నీలిమ

సెక్షనాఫీసరు కృష్ణారావు వంక చూపింది... అతనొక క్రూర ఆఫీసరు. నీలిమ వంక ఆరాధనగా చూడ్డం గమనించింది. అతని చూపులు ఆమె నడుంమీద నిమ్మపండు రంగులో ముచ్చటగా వున్న ముడతల్ని తమకంతో చూస్తున్నాయి.

నీలిమ అత్యవసరమైతే తప్ప అతని వద్దకు వెళ్లదని తెలుసు. అంతలో ఒక విషయం గుర్తుకొచ్చి...

"నీకో రహస్యం చెప్పనా?" నెమ్మదిగా అంది కోమలి.

"చెప్పు!"

"విన్న తరువాత బాధపడకూడదు"

"సరే!"

"నీ పచ్చని నడుంమీద ముడతల్ని... ముచ్చటగా పనస తొనలంటాడు. రోజూ వాటిని చూపులతోనే చప్పరిచ్చేస్తున్నాడు" మత్తుగా నవ్వుతూ అంది కోమలి.

నిలిమకి కోపం వచ్చింది... బాధ కలిగింది... సిగ్గు వచ్చింది... ఆనందం కలిగింది. అనుకోకుండా విచిత్రమైన అనుభూతి కలిగింది మనసుకి. వెంటనే తేరుకొని "సరే! సాయంత్రం ఆరుగంటలకి రండి! ఎక్కడికి వెళ్లకుండా ఇంట్లో వుండమని చెబుతా!"

కోమలి తన సెక్షన్‌కి వెళ్లిపోయింది.

* * *


సాయంత్రం సరిగ్గా ఆరుగంటలకి కోమలి భర్త సుధాకర్‌తో వచ్చింది.

సుధాకర్, శంకరం హాల్లో కూర్చొన్నారు. నీలిమ కాఫీ యిచ్చింది. వంటింట్లో డైనింగ్ టేబుల్ వద్ద కోమలి... నీలిమ కాఫీ తాగుతున్నారు.

ఆఫీసులో కుసుమ సిగ్గుపడేలా బిహేవ్ చేస్తోంది కోమలి!" అంది నీలిమ

చలించే మనసు మగవాడికున్నంత కాలం... ఆడదానిలో చపలత్వం అలాగే వుంటుంది నీలిమ! యిందులో ఆడదానిదే తప్పు అనడం పొరపాటు కాఫీ సిప్ చేస్తూ కోమలి.

## భయం



"నేనేమంటానో అని భయపడి రాత్రంతా ఈ పులి బోనులో పడుకున్నావా! రా! నీ పని చెప్తా" అంది భార్య.

"నేను రాను. నాకు చచ్చే భయం. ఈ పులి ప్రక్కనే పడుకుంటా" అన్నాడు భర్త.

– డా.ఆర్.విజయ్‌కుమార్
(రెడ్డిపాలెం)

పద్మజ... సూర్యనారాయణలు మరీ తెగించేసారు! ఆఫీసనిగాని... చుట్టుపక్కల చూస్తున్నారని గాని... కించిత్ కూడా బాధపడటం లేదు''.

''ఒక్కటే నీలిమ! మగవాడి బుద్ధి పవిత్రంగా లేనప్పుడు... ఆడదాని శీలం పవిత్రంగా ఎలా వుంటుంది?''

''........''

''ఈ రోజుల్లో ఎంతమంది మగవాళ్లు! ఆడదాన్ని నిర్మలంగా చూస్తున్నారు'' సీరియస్‌గా ప్రశ్నించింది కోమలి.

''నిజమే కాని! జీవితం వాళ్ల సంబంధాన్ని ఎన్నాళ్లు కప్పివుచ్చుతుందో? ఆ పై ఇబ్బందుల్లో పడుతుందోనని, బాధగా వుంది కోమలి''.

''బాధ పడటం కాదు నీలిమ! ఇప్పుడు సమాజంలో స్త్రీ పురుషుడితో సమానంగా వుండటమే కాదు... అన్ని వేళలా ప్రక్కన నడుస్తోంది... అందువల్ల మగవాడికి తప్పనిన రైనవన్నీ... ఆడదానికి తప్పనిసరి అవుతాయి ...ఒకప్పుడు ఆడవాళ్లు యిలాంటి విషయాలకి సిగ్గు పడేవారు.... బాధపడేవారు... కాని యిప్పుడలా కాదు! సమాధానం చెప్పవలసిన రోజులివి....''

''అన్నీ సరే! ఆడదాని ప్రవర్తనకి... శీలానికి... కొన్ని నియమాలు వున్నాయి కదా! అవి కూడ వదిలేస్తే ఎలా?

''వదిలేయడం కాదు! అవి మారుతూ వుంటాయి! విలువ లేనివి... కాలం ధాటికి తట్టుకోలేనివి... కాలగర్భంలో కలిసిపోతాయి. ఆడదాని శీలానికి నియమాలు వున్నట్లే... మగవాడి ప్రవర్తనకి వుండాలి కదా? మగవాడు వుంచితేనే కదా ఆడదాని శీలానికి నియమాలు వుండేది!''

నీలిమ ఏం మాట్లాడలేకపోయింది.

''శీలం అంటే శరీరం కాదు! శరీరంలో లేదు అనేది మనుషులు అర్థం చేసుకోవాలి! మనిషికి వ్యక్తిత్వం అంటే... మానవత్వం... పరోపకారం... సేవా దృక్పథం... మంచితనం. ఈ వ్యక్తిత్వాన్ని బట్టే మగవాడి శీలాన్ని నిర్వచించినట్లే. ఆడదాన్ని అలాగే చూడాలి. ఆమె వ్యక్తిగత జీవితం... ప్రవర్తన శీలం క్రింద రావు అని అందరూ గ్రహించాలి.

.........

''మారుతున్న కాలాన్నిబట్టే దాని అర్థం మారుతుంది.... విలువ మారుతుంది! దాన్నిబట్టే స్త్రీలుంటారు! అంతేగాని త్రేతాయుగం నాటి నిర్వచనం తీసుకొచ్చి ఆడదాన్ని కొలవకూడదు.''

అవుననిపించింది నీలిమకి. అంతలో సుధాకర్ కోమలిని పిలిచాడు తరువాత యిద్దరూ వెళ్లిపోయారు.

* * *

ఆ రాత్రంతా నీలిమకి నిద్రపట్టలేదు. తను అమమానం మనిషి... అందుకే అన్నిటిని భూతద్దంలో చూస్తోంది. మారిన సమాజాన్ని తను అర్థం చేసుకోలేదు... తను వంట పట్టించుకోలేదు... తను మారలేదు.

శీలం అనేది స్త్రీ పురుషుల కిద్దరికీ సమానమే!

ఇన్నాళ్లు ఆడదాని శీలానికొక నిర్వచనం. మగవాడి శీలానికొక నిర్వచనం చెప్పారు!

మగవాడి శీలానికి లేని నియమాలన్నీ ఆడదానికి తగిలించి బంధించారు!

ఇప్పుడా విలువలేని నియమాలన్నీ కాలగర్భంలో కలిసిపోయాయి! తన భర్త శంకరానికి ఏవి తప్పడం లేదో... తనకి అవే తప్పవు! పై ఆఫీసర్లతో చనువుగా వుండటం... తన భర్తకి ఎలా తప్పటం లేదు? తనకి మాత్రం అవి లేకుండా పోతాయా? మరి చెడ్డ పేరొస్తే! "చనువు" అనే దానికి చెడర్థం ఎందుకు తీసుకోవాలి? అంతే కాదు, ఎవరి స్థాయిని బట్టి వాళ్లు ఆలోచిస్తారు! ఒకళ్లు 'వుంది' అంటే వుండేది కాదు శీలం! పదిమంది 'లేదు' అన్నా లేకుండా పోయేది కాదు.

ఆడదాని శీలం పదిమంది నోళ్లల్లో లేదు! మనస్సాక్షిలో వుంది! మరి పదిమంది మగవాళ్ల నోళ్లు తిన్నగా వుంటాయా? ఉండవు! ఉండవు అంటే కుదరదు! ఉండి తీరాలి!

కాకా పట్టే పగాళ్లు వున్నంతకాలం! కాకా పట్టే ఆడవాళ్లు తయారవుతారు! తన భర్త శంకరం ఎలా వున్నాడో... తనూ అలాగే వుంటుంది. కాకాలు పడుతున్న మగవాడికి ఏ శీలం వుందో.. అదే శీలం ఆడదానికి వుంటుంది. పోయిందేం వుంది?

రేపే కృష్ణారావుకి... తన పనస తొనలందించి... ఈ చాకిరీ నుండి విముక్తి పొందాలి!

ఆడదాని శీలం గురించి బెంగపెట్టుకొనే ఓ పురుష పుంగవుల్లారా! మీరే మా ఆదర్శం!

*

## కొత్త మందు

ఏదైనా జబ్బుకు ఒక కొత్తమందు తయారు చేయాలంటే 30 మంది శాస్త్రవేత్తలు 5 వేలకు పైగా రసాయనిక పదార్థాలను పరిశీలిస్తారు. 40 వేల రక రకాల పరీక్షలు చేస్తారు. ఈ శ్రమకు 7 సం.లు పడుతుంది. 5 కోట్ల రూపాయలు ఖర్చువుతుంది.



—డాక్టర్ ఆళ్ల